

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్

కామారెడ్డి



శుక్రవారం 12 సెప్టెంబర్ 2025 6 పేజీలు


### ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు

## సకాలంలో బిల్లుల చెల్లింపులు

### - కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి

### - సిరన్ పల్లిలో లబ్ధిదారులతో భేటీ

### - ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల సందర్శన

**సూర్య నిజామాబాద్ జిల్లా ప్రతినిధి**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లుల చెల్లింపులు జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేయాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. నవీపేట మండలం సిరన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను కలెక్టర్ గురువారం పరిశీలించారు. లబ్దిదారులను కలిసి, ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని ఆరా తీశారు. గ్రామంలో 93 మందికి ఇళ్లు మంజూరు కాగా, 69 గ్రౌండింగ్ అయ్యాయని, 12 ఇండ్లు స్లాబ్ దశలో ఉన్నాయని అధికారులు కలెక్టర్ దృష్టికి తెచ్చారు. మిగతా 24 మంది కూడా ఇళ్లను నిర్మించుకునేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. ఇంటి నిర్మాణ దశలను అనుసరిస్తూ లబ్దిదారులకు



వెంటదివెంట బిల్లుల చెల్లింపులు జరిగేలా చూడాలన్నారు. ఏమైనా సాంకేతిక ఇబ్బందులు ఉంటే, అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ బిల్లుల చెల్లింపులలో జాప్యం జరుగకూడదని అన్నారు. లబ్దిదారులకు సెర్ప్ ద్వారా రుణాలు మంజూరు అయ్యేలా చొరవ చూపాలని హితవు పలికారు. ఉచిత ఇసుక అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కేవలం రవాణా, కూలీల వేతనాలను మాత్రమే లబ్ధిదారులు చెల్లిస్తే, (మిగతా 2లో)

## బిసి డిక్లరేషన్ దేశానికే ఆదర్శం

### - జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ కాంగ్రెస్ పార్టీ తీసుకున్న నిర్ణయం దేశానికే ఆదర్శమని, జిల్లా ఇంచార్జ్ మంత్రి సీతక్క చెప్పారు. గురువారం మండల కేంద్రంలోని స్థానిక ఎస్పీ గార్డెన్ లో నిర్వహించిన మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశానికి ఆమె హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన గ్యారంటీలను అమలు చేసిందని, కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను, బిసి డిక్లరేషన్ నాయకులు క్షేత్ర స్థాయిలో ప్రజలకు వివరించాలని, ఏఐసీసీ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఇచ్చిన హామీ మేరకు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 42% బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ నిర్ణయం తీసుకుందని వివరించారు. అనంతరం ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ ద్వారా ప్రజలకు ఇచ్చిన హామీని నెరవేర్చిన సందర్భంగా ఈనెల 15వ తేదీన నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ కృతజ్ఞత సభను విజయవంతం చేయాలని, మండలం నుండి పదివేల జన సమీకరణ చేయాలని, బిసి బహిరంగ సభకు పార్టీలకతీతంగా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాసరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ (మిగతా 2లో)



### బిసి డిక్లరేషన్ సభ కనివిని ఎరుగని రీతిలో

## విజయవంతం చేయాలి

### - ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోకి వచ్చాక ప్రజా పాలనలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకుంటూ బిసి డిక్లరేషన్ అమలు చేస్తూ కామారెడ్డిలో నిర్వహిస్తున్న బీసీ బహిరంగ సభను విజయవంతం చేయాలంటూ బీబీపేట్, దోమకొండ, బిక్నూర్ ,మండల కేంద్రాలలో ముఖ్య నాయకులతో విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న మంత్రి సీతక్క ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్‌లు అన్నారు. ఈ సందర్భంగా షబ్బీర్ ఆలీ మాట్లాడుతూ అధికారంలో ఉన్నామంటే కార్యకర్తల పది సంవత్సరాల పోరాటం, వారి కష్ట ఫలితమే ఎన్నికల్లో ప్రజలకు ఏవైతే వాగ్దానాలు ఇచ్చాము అవి ఒక్కొక్కటిగా ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం బీసీ డిక్లరేషన్ డ్రాఫ్ట్ మా నివాసంలోనే జరిగింది. కామారెడ్డి పట్టణంలోనే డిక్లేర్ చేశారు. అమలు విజయోత్సవ సభ కూడా కామారెడ్డిలో నిర్వహించడం చాలా ఆనందంగా ఉంది ఈ సభను కనివిని ఎరగని రీతిలో విజయవంతం చేసి బిజెపి ప్రభుత్వానికి కనువిప్పు చేయాలి. రాహుల్ గాంధీ 4వేల కి.మీ ,పైగా పాదయాత్ర చేసి దేశవ్యాప్తంగా ప్రజల మనసులను అర్థం చేసుకుని, తెలంగాణ ప్రజలకు కావలసిన పథకాలను రూపొందించి అందిస్తున్నారు. వెనుకబడిన వర్గాలకు రాజకీయ అధికారం కల్పించడంలో తెలంగాణ దేశంలోనే మొదటి స్థానంలో ఉంది కామారెడ్డిలో ప్రకటించిన బీసీ డిక్లరేషన్ తెలంగాణ అసెంబ్లీలో ఆమోదం పొంది పార్లమెంట్‌లో ఆమోదింప చేయడానికి ఢిల్లీలో ధర్నా చేసాం బిజెపి అసలు రంగు (మిగతా 2లో)



## బోధన్‌లో ఉగ్రమూలాలు...



**సూర్య బోధన్**

దిల్లీ పోలీసులు బోధన్ పట్టణంలోని అనీసనగర్‌కు చెందిన డీ ఫార్మసీ మూడో సంవత్సరం చదువుతున్న మహమ్మద్ ఉజఫా యమన్‌ని ఐసిస్ సంబంధాలపై అనుమానంతో అదుపులోకి తీసుకుని అతని వద్ద నుంచి తుపాకీ స్వాధీనం చేసుకున్నారు.నిందితుడిని ఎడపల్లి మండల పోలీస్ స్టేషన్‌లో సీపీ సాయి చైతన్య దాదాపు రెండు గంటల పాటు గోప్యంగా విచారణ చేశారని సమాచారం, అనంతరం సాయంత్రం నిందితుడిని బోధన్ కోర్టులో ప్రవేశపెట్టారు. ఉగ్రవాద కార్యకలాపాలను నిలువరించడానికి కేంద్ర ప్రభుత్వ ప్రత్యేక పోలీసు బృందాలు, దిల్లీ స్పెషల్ సెల్ పోలీసులు నిఘాను విస్తృతం చేశాయి. ఈ నేపథ్యంలో ఝర్ఖాండ్ రాష్ట్రంలో రాంచీ పట్టణంలో బాంబు దాడులకు కుట్రలు చేస్తున్న డానిష్ అనే ఉగ్రవాదిని పోలీసులు ఇటీవలే (మిగతా 2లో)

## భారీ వర్షాలు కురిసే అవకాశం

### - జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### - జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

జిల్లాలో 5 రోజులపాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నదని కావున జిల్లాలోని ప్రజలు అప్రమత్తంగా ఉండి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ సూచించారు. జిల్లాలో నేటి నుండి (మిగతా 2లో)



# యూరియా కోసం రోడ్డెక్కిన అన్నదాత...

**సూర్య కామారెడ్డి టౌన్**




కామారెడ్డి జిల్లాలో యూరియా కోసం రైతన్నలు రోడ్డు ఎక్కుతున సంఘటనలు రోజుకో మండలం లో ఎక్కడో ఒకచోట చోటు చేసుకుంటూనే ఉన్నా.. సరిపడా యూరియా సరఫరా చేయడం లో అటు ప్రభుత్వం, ఇటు అధికారులు విఫల మయ్యారు. తాజాగా గురువారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఉదయం నుంచి యూరియా కోసం క్యూ లైన్ లో నిలుచున్న రైతులు సరిపడా యూరి యా లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తూ సిరిసిల్ల-కామారెడ్డి రోడ్డుపై గంజి గేటుకు ఎదురుగా బైఠాయించి నిరసన తెలిపారు. ప్రస్తుతం పంటలకు ప్రత్యేక అవసరమైన యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వహిస్తుందని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు.

**టోకెన్లు ఇచ్చి పంపించిన అధికారులు..**

కామారెడ్డి జిల్లా కేంద్రంలో 200 బ్యాగుల యూరియా ఉండగా అంతకు రెట్టింపు మంది రైతులు యూరియా కోసం వచ్చి క్యూ లైన్ లో నిల్చున్నారు. దీంతో ఇక్కడున్న యూరియా ఎవరి కి సరిపోదని గ్రహించిన అధికారులు మళ్లీ రేపు కూడా యూరియా లోడ్ వస్తుందని, ఇప్పుడున్న యూరియాతో పాటు రేపు వచ్చే యూరియాకు కూడా కలిపి టోకెన్లు ఇస్తామని రైతులను సర్ది చెప్పి టోకెన్లు ఇచ్చి పంపించి వేశారు. కాగా ఈ విషయమై మండల వ్యవసాయాధికారి పవన్ కుమార్ మాట్లాడుతూ.. కామారెడ్డి మండలంతో పాటు చుట్టుపక్కల ప్రాంతాల రైతులు తరలి రావడం వల్లనే ఈ పరిస్థితి వచ్చిందన్నారు. అందజేస్తామన్నారు. రైతులందరికి సరిపడా యూరియా అందజేస్తామన్నారు.

## 44 వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాల్ బ్యాడ్మింటన్ క్రీడా పోటీలకు ఎంపికైన క్రీడాకారులకు క్రీడా దుస్తుల పంపిణీ

**సూర్య ఇందూర్**



ఈనెల 13,14 తేదీలలో జనగాం జిల్లా జాఫర్ గాడ్ లో జరిగే 44వ తెలంగాణ రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ బాలుర మరియు బాలికల బాల్ బ్యాట్మెంటన్ ఛాంపియన్షిప్ కు ఉమ్మడి నిజామాబాద్ జిల్లా తుదిజట్టును ను ఎంపిక చేయడం జరిగింది. జిల్లా బాల్ బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా జిల్లా పరిషత్ హై స్కూల్ ఇందల్వాయి గ్రౌండ్ లో బాలురకు , బాలికలకు జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్ మోర్తాడ్ లో సన్నత శిబిరాన్ని నిర్వహించి తుది జట్టును ఎంపిక చేయడం జరిగింది. ఎంపికైన క్రీడాకారులకు కామారెడ్డి జిల్లా బాల్ బ్యాట్మెంటన్ సంఘ అధ్యక్షులు ఎల్ నర్సింగ్ రావు గారు క్రీడా దుస్తులను అందజేయడం జరిగింది .బాలుర విభాగంలో సాయినాథ్, హర్షిత్, శ్రీమన్, శ్రీ రోహన్ ,అమర్ నాగచైతన్య ఈశ్వర్, లోకేష్, సాయిరాం, రిషికేష్, బాలికల విభాగంలో రితిక ,వైష్ణవి , సహస్ర, సంజన నవీన,నందిని, మనస్విని, నౌ షీన్ ,నవీన, స్వప్న, ఎంపిక చేయడం జరిగింది.కార్యక్రమంలో నిజామాబాద్ బాల్ బ్యాడ్మింటన్ సంఘం ప్రధాన కార్యదర్శి శ్యామ్, కామారెడ్డి జిల్లా కార్యదర్శి కృష్ణమూర్తి, కోశాది కారి రాజేశ్వర్ ,కార్తీక్ మరియుఇందల్వాయి మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు మోత్కూరు నవీన్ గౌడ్. పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరా మిరెడ్డి , ఉపాధ్యాయులు లక్ష్మీనాథం. గోపి ,శ్యాం రావు, గ్రామ యువకులు సత్యనారాయణ, శేఖర్, చంద్రశేఖర్ , , పాల్గొన్నారు.

## ఐదు లక్షల ఎల్ ఓ సి అందజేసిన నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ రేకులపల్లి భూపతిరెడ్డి

**సూర్య ఇందూర్**



నిజామాబాద్ రూరల్ నియోజవర్గం డిచ్పల్లి మండలం ధర్మారం (బి ) గ్రామానికి చెందిన మేకల నిహారిక ఏ వి కాలువ లోపం (అట్రియో వెంట్రిక్యులర్ కెనాల్ డిఫెక్ట్) అనేది గుండె యొక్క కింది గదులను వేరుచేసే సెప్టం లోని లోపం వల్ల దీర్ఘ కాలంగా బాధపడుతూ హైదరాబాదులో నుండి నిమ్స్ హాస్పిటల్లో ప్రవేశం చేయడం జరిగింది. విషయాన్ని ధర్మారం కాంగ్రెస్ పార్టీ నాయక ులు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతిరెడ్డి కి తెలపగ, వెంటనే వైద్యం కొరకు ఐదు లక్షల ఎల్ఓసి ని నిజామా బాద్ రూరల్ క్యాంప్ కార్యాల యంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి అందజే శారు.

## ఏ ఎస్ పి ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా ఏఎస్పీ చైతన్య రెడ్డిని గురువారం రోజున ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో గురువారం రోజున కామారెడ్డి జిల్లా ఏఎస్పీ చైతన్యరెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి మేడంకు శాలువా కప్పి బోకే ఇవ్వడం ఇచ్చి, సన్మానం చెయ్యడం జరిగింది.

## పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ చేసిన ప్రముఖ పారిశ్రామిక వేత్త ఏనుగు దయానంద రెడ్డి

**సూర్య ఇందూర్**



ప్రముఖ పారిశ్రామిక వేత్త క్రీడాదాత విద్యాదాత ఏనుగు దయానంద రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తొర్లికొండ కు లక్ష రూపాయల విలువగల సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ చేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యా యులు మరియు జక్రాన్ పల్లి మండల విద్యాధికారి మూడెడ్ల శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏనుగు దయానంద రెడ్డి దాతృత్వ భావనతో తొర్లికొండ పాఠశాలకు సైన్స్ ల్యాబ్ మెటీరియల్ వితరణ చేయడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తూ ఈ యొక్క సైన్స్ క్లబ్ మెటీరియల్ వలన విద్యార్థులకు బోధన సులభతరంగా అర్థమయ్యే విధంగా ఉంటుంద న్నారు.విద్యార్థులకు బోధన ప్రయోగపూర్వకంగా వివరించడానికి ఈ యొక్క సైన్స్ మెటీరియల్ ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అదేవిధంగా ఈ సంవత్సరం పదివేల రూపాయల పిలువగల స్పోర్ట్స్ మెటీరియల్ మరియు రెండు లక్షల రూపాయలు విలువగల కంప్యూటర్లను పాఠశాలకు అందజేశా రన్నారు. ఈ సందర్భంగా ఏనుగు దయానంద రెడ్డి కి కృతజ్ఞతలు తెలియ జేసారు.ఈ యొక్క మెటీరియల్ పాఠశాలకు ఇవ్వడంలో కృషి చేసినటు వంటి జైడి రాజ్ కుమార్ ,చిట్టాపూర్ గణేష్, పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ మర్కంటి గంగామోహన్ కు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యాయులు సాయిలు, రామకృష్ణ, గంగాధర్, డా నరసింహారావు, మర్కంటి గంగా మోహన్, పల్లె గంగాధర్ మరియు ఓఎస్ శేఖర్ లు పాల్గొన్నారు.

## నిజాంసాగర్ ప్రాజెక్టు 1 గేటు ద్వారా నీటి విడుదల

**సూర్య నిజాంసాగర్**

నిజాంసాగర్ ప్రాజెక్టులోకి ఎగువ భాగంలో నుండి వరద నీరు వచ్చి చేరు తూ ఉండడంతో గురువారం సాయంత్రం ప్రాజెక్టు ఒక గేటు ఎత్తి నీటిని విడుదల చేశారు. నిజాంసాగర్ ప్రాజెక్టు నీటిమట్ట సామర్థ్యం 1405 అడు గులకు గాను 1405 అడుగులు, టీఎంసీలలో 17.80 లకు గాను 17.80 టిఎంసిల నీరు గురువారం సాయంత్రానికి ప్రాజెక్టులొ నిల్వ ఉంచుతూ, ఎగువ ప్రాంతంలో నుండి 7441 క్యూసెక్కుల నీరు ఇన్ ఫ్లో గా వచ్చి చేరుతుండగా, 5497 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నామని నీటిపా రుదల శాఖ ఏఈఈ అక్షయ్ తెలిపారు. ప్రాజెక్టు దిగువ పరివాహక ప్రాంత రైతులు,,గొర్రెలు మేకలు పశువుల కాపరులు ఎవరు కూడా మంజీరా లోకి వెళ్ళవద్దని ఆయన ప్రజలను సూచించారు. ప్రాజెక్టులోకి ఇన్ ఫ్లో పెరిగితే ఏ క్షణంలోనైనా మరిన్ని గేట్లు ఎత్తి నీటిని విడుదల చేయడం జరుగుతుం దన్నారు. ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని కోరారు.

## 8 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్

**సూర్య బాల్కొండ**

బాల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని చిట్టాపూర్ గ్రామ శివారులోని డంపి ంగ్ యార్డ్ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు గురు వారం పేకాట స్థావరంపై దాడి చేసి పేకాట ఆడుతున్న 8 మంది జూదరు లను అరెస్టు చేసి వారి వద్దనున్న రూ. 4500 నగదుతో పాటు 8 సెల్ ఫోన్ లను స్వాధీన పరుచుకొని,కేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శైలేందర్ తెలిపాడు.

## దరఖాస్తు చేసుకోవాలి

**సూర్య మోపాల్**

బీడీ కార్మికుల పిల్లలు ఉపకారవేతనాలకు దరఖాస్తు చేసుకోవాలని ఈఎస్ఐ డైరెక్టర్ హరిణి తెలిపారు. మోపాల్ మండల్ బోర్గాం (పీ)జడ్పి ఎచ్ఎస్ విద్యార్థుల తల్లి దండ్రులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. తరగతుల వారిగా విద్యార్థులు పొందే ఉపకారవేతనా లను వివరించారు. బీడీ కార్మికులు తీసుకోవలసిన జాగ్రత్తలను తెలిపారు. ఈ సందర్భంగా 20మంది విద్యార్థులను ఉపకారవేతనాల కోసం ఆన్ లైన్లో దరఖాస్తు చేయించారు. దరఖాస్తుల స్వీకరణకు ఈ నెల 15వరకు గడువు ఉందని. ఈ అవకదశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రాధానోపాధ్యాయులు శంకర్, బీడీ కంపెనీ టేకేదార్ ఆనంద్, ఉపాధ్యా యులు తదితరులున్నారు.

## జిపిఓగా బదిలీపై వెళ్తున్న వారికి సన్మానం చేసిన మున్సిపల్ కమిషనర్ మహేష్

**సూర్య ఎల్లారెడ్డి,**



ఎల్లారెడ్డి మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఇంచార్జ్ ఆఫీసర్స్ గా బాధ్యత లుచేస్తున్న వారికి జిపిఓగా బాధ్యతలుతీసుకొని వెళుతున్నందున గురువారం వారికి మునిసిపల్ కమిషనర్ మహేష్ కుమార్ వీడ్కోలు సమావేశం నిర్వహించి వారిని శాలువాతో సన్మానం చేసి సత్కరించారు. ఈ కార్యక్రమ ంలో మేనేజర్ వాసంతి, జ్యోతి, సుజాత, ఏఈ వినోద్ ,వార్డ్ ఆఫీసర్స్ అంజన్న, సూర్య వర్ధన్, గంగాధర్, ,బిల్ కలెక్టర్స్, కంప్యూటర్ ఆపరేటర్స్ ప్రదీప్, అజయ్,శ్రీకాంత్, తో పాటు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని కలెక్టర్ కు వినతి

**సూర్య- నవీపేట్**



గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు. మం డల కేంద్రానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డిని గురువారం కలిసిన పంచాయతీ కార్మికులు తమ సమస్యలు పరిష్కరించాలని, గ్రామపంచాయతీ యూని యన్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. దసరా పండుగ సందర్భ ంగా కార్మికులకు బోనస్ తో పాటు కొత్త వేతనం వెంటనే చెల్లించాలని పిఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ సౌకర్యాలను కల్పించాలని కోరారు. ఇందిర మ్మ ఇండ్లను నిరుపేదలకు ప్రభుత్వమే కట్టి ఇవ్వాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగం గంగాధర్, సిఐటియు మండల అధ్యక్షులు మేక ఆంజనేయులు, పోశెట్టి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ బందోబస్తు మధ్య యూరియా పంపిణీ

**సూర్య నిజాంసాగర్**



మండలంలోని వడ్డేపల్లి, నర్సింగ్ రావు పల్లి గ్రామాల్లో గురువారం పోలీసుల బందోబస్తు మధ్య రైతులకు యూరియా బస్తాలను పంపిణీ చేశారు. ఒక పాస్ పుస్తకంపై ఒక యూరియా బస్తాను రైతులకు పంపిణీ చేశారు. భూమి ఎక్కువ ఉన్నా రైతులు ఒక యూరియా బస్తా సరిపోదని తమ పొలాలకు సరిపడేంత యూరియాను ఇవ్వాలని అధికారులను కోరారు. త్వరలో మరిన్ని యూరియా బస్తాలు వస్తాయని అప్పుడు అందరికీ సరిపడా ఇస్తామని ఏవో అమర్ ప్రసాద్ రైతులకు సూచించారు. బస్తాల పంపిణీ సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా ముందస్తు జాగ్రత్తగా పోలీసులు యూరియా పంపిణీ కేంద్రాల వద్ద బందోబస్తు పర్యవేక్షించారు. పంపిణీ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి అమర్ ప్రసాద్, అచ్చంపేట్ సొసైటీ చైర్మన్ నరసింహారెడ్డి, కార్యదర్శి సంగమేశ్వర్ గౌడ్, మల్లూరు సొసైటీ కార్యదర్శి సాయిలు, సిబ్బంది విట్టల్, రాజు, సత్యనారాయణ, పిట్లం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధ్యానబోయిన రాజారాం, మాజీ ఉపసర్పంచ్ బొజ్జ అంజయ్య, ఏఎస్ఐ సాయిలు, కానిస్టేబుళ్లు బద్రీనాథ్, రాము లతోపాటు రైతులు, ఆయా గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# బోధనలో నాణ్యత పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలి

**- మండల విద్యాశాఖ అధికారి**

**సూర్య బాల్కొండ**



పాఠశాల స్థాయిలో పటిష్టమైన పునాదులు వేయడానికి బోధనలో కొత్త సాంకేతిక బోధనా పద్ధతులను అవలంబించాలని. ఈ విద్యాసంవత్సరంలో అకాడమిక్ క్యాలెండర్ ప్రకారం స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పాఠశాల విద్యాశాఖ మార్గదర్శకాలను విడుదల చేసిందని స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారుల పర్యవేక్షణలో నిర్వహించే స్కూల్ కాంపెక్స్ సమావేశాలకు ఉపాధ్యాయులు వందశాతం హాజరు కావాల్సి ఉంటుందని. కాంప్లెక్స్ సమావేశం ముగిసిన వెంటనే తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ మొబైల్ యాప్‌లో కాంప్లెక్స్ హెచ్ఎం ఆధ్వర్యంలో మీటింగ్ మినట్స్‌ను అప్‌లోడ్ చేయాల్సి ఉంది. కాంప్లెక్స్ సమావేశాలకు హాజరైన టీచర్లకు మొబైల్ యాప్ ద్వారా ఆన్‌లైన్ సర్టిఫికెట్ జనరేట్ చేయబడుతుంది. కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించే సమయంలో. పాఠశాల పరిధిలో ఐఎఫ్‌సీ ప్యానెళ్లు, సబ్జెక్ట్ . ఉపాధ్యాయులు కాంప్లెక్స్ సమావేశాలకు హాజరయ్యే క్రమంలో పిల్లల పురోగతి, విద్యార్థులలో నైతిక విలువలను పెంపొందించాలన్నారు, గ్రంథాలయాలను విస్తృతంగా వినియోగం తీసుకొచ్చి విద్యార్థులకు జ్ఞానాన్ని అందించాలని, ప్రతి ఒక్కరూ కూడా శాస్త్ర సాంకేతిక ను అందిపించుకోవాలన్నారు అందించాలని ,నిరంతర వృత్తిపరమైన అభివృద్ధికి స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిరంతర వృత్తిపరమైన అభివృద్ధికి ఒకవేదికగా పని చేస్తాయన్నారు, బోధనలో నాణ్యత పెరగడంతో పాటు విద్యార్థుల అభ్యసన ఫలితాలను బలోపేతం చేసేందుకు అవకాశం కలుగుతుంది. ఉపాధ్యాయుల అనుభవాలను పంచుకోవడం, ఉత్తమ పద్ధతుల మార్పిడి, భాగస్వామ్య అభ్యాసన సంస్కృతిని పెంపొందిస్తుంది. . ఆరో తరగతి నుంచి తొమ్మిదో తరగతులను నిర్వహిస్తున్న అన్నిపాఠశాలల సహాయకులు స్కూల్ అసిస్టెంట్లు భాషా పండితులు సంబంధిత సబ్జెక్టు పాఠశాల సముదాయ ప్రాంగణాల్లో నిర్వహించే కాంప్లెక్స్ సమావేశాలకు హాజరుకావాల్సి ఉంటుందని మండల విద్యాశాఖ అధికారి ఒక ప్రకటనలో తెలిపారు సమావేశాల్లో ఉపాధ్యాయుల సూచనలను డాక్యుమెంట్ రూపంలో తయారు చేసి ఎస్‌సీఈఆర్టీ సమగ్ర శిక్ష శాఖలకు పంపించాలి. ప్రతీనెల 28వ తేదీన నిర్వహించే జిల్లా సమీక్ష సమావేశంలో కాంప్లెక్స్‌లో తమ దృష్టికి వచ్చిన అందరి అభిప్రాయాలను సీహెచ్ఎం, ఎంఈవోల ద్వారా డీఈవో సేకరించి సమాచారం అందించాల్సి ఉంటుంది. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ కాంప్లెక్స్ సెక్రటరీ శ్రీ లక్ష్మి, డిస్టి రిసోర్స్ పర్సన్ జిల్లా రిసోర్స్ పర్సన్ నాగుల రాజేందర్ గౌడ్, ఐదు మండలాల తెలుగు భాష ఉపాధ్యాయులు ఆలూరు, ఆర్మూర్, బాల్కొండ, మెండోరా, ముప్కాల్ తదితర మండలాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మత్త మాల ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో దేవునిపల్లిలో వైద్య శిబిరం ఏర్పాటు

**- డాక్టర్ శరత్ కుమార్**

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ నాలుగో వార్డు పరిధిలోని దేవునిపల్లి గ్రామంలో గురువారం మత్తమాల ఆరోగ్య కేంద్రం డాక్టర్ శరత్ కుమార్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని ఆరోగ్య కేంద్రం సిబ్బంది ప్రత్యేక చొరవతో గ్రామంలో ఏర్పాటు చేశారు. గ్రామ ప్రజల్లో వ్యాప్తి చెందుతున్న జ్వరాలు, వైరల్ ఫీవర్ సమస్యలను గుర్తించి, నివారణ చర్యల కోసం ఈ శిబిరం ఏర్పాటు చేసినట్టు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం లలిత, ఆశా వర్కర్ విజయలక్ష్మి గ్రామంలోని పలువురికి వైరల్ ఫీవర్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షల అనంతరం రోగులకు అవసరమైన మందులు, గోలీలు ఉచితంగా అందజేశారు. ఏఎన్ఎం లలిత మాట్లాడుతూ ప్రస్తుత వర్షాకాలంలో మలేరియా, వైరల్ ఫీవర్ వంటి వ్యాధులు సులభంగా వ్యాప్తి చెందే అవకాశం ఉంటుంది. అందుకే ప్రజలు తాగునీటిని మరిగించి వాడుకోవాలి. అలాగే గ్రామంలో చెత్త, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అని సూచించారు. వైద్య శిబిరం ఏర్పాటు చేసిన మత్తమాల ఆరోగ్య సిబ్బందిని దేవునిపల్లి ప్రజలు అభినందించారు. .

## ఇందిరమ్మ ఇండ్లలో వేగం పెంచాలి..

**- కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి..**

**సూర్య నవీపేట్**



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలని లబ్ధిదారులు పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వినయ్ కృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని సిరన్ పల్లి గ్రామంలో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను ఆయన గురువారం పరిశీలించారు. ఈ గ్రామం పైలట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక కాగా మొదట విడుదల 93 ఇండ్లు మంజూరయ్యాయి. 34 ఇండ్లు వివిధ దశలో ఉండగా 11 ఇండ్లు స్లాబ్ లు పూర్తయ్యాయి. పనులలో వేగం పెంచి ప్రభుత్వ పథకాలను పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇండ్ల నిర్మాణానికి ఇసుక లభించడం లేదని లబ్ధిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. లబ్ధిదారులకు ఉచితంగా ఇసుక సరఫరా జరిగే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలో గల మండల ప్రజా పరిషత్ లో ఎంపీడీవో నాగనాథ్, ఎంపీఓ రామకృష్ణలతో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులలో వేగం పెంచి త్వరితగతిన పూర్తి చేయించి, బిల్లులను లబ్ధిదారుల ఖాతాలో సకాలంలో జమ చేయాలని ఆదేశించారు. తహసిల్దార్ కార్యాలయంలో రికార్డులను తనిఖీ చేశారు. సాదా బైనామాల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపినారు.

## బకాయిలు వెంటనే చెల్లించండి

**- టియుసిఐ సంయుక్త జిల్లా సహాయ కార్యదర్శి వి. సత్తేక్క డిమాండ్**

**సూర్య మోర్తాడ్**



గత రెండు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు నెలసరి జీతాలు చెల్లించకపోవడం వల్ల కార్మికులు తీవ్ర కష్టాలు పడుతున్నారని, వెంటనే స్పందించి కార్మికులకు రావలసిన బకాయిలు చెల్లించాలని టియుసిఐ నిజామాబాద్ రూరల్, కామారెడ్డి సంయుక్త జిల్లా సహాయ కార్యదర్శి వి. సత్తేక్క డిమాండ్ చేశారు. ఈ మేరకు మోర్తాడ్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు గురువారం కార్మికులతో ధర్నా నిర్వహిం చారు. ఎంపీడీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం సత్తేక్క మాట్లాడుతూ, పోరాడి సాధించుకున్న తెలంగాణలో జీతభత్యాల కోసం అడుక్కో వలసిన పరిస్థితులు తలెత్తడం బాధాకరమని సత్తేక్క అన్నారు. అంతేగా కుండా ప్రతి సంవత్సరం గ్రామపంచాయతీ కార్మికులకు దసరా పండగకు ముందుగా యూనిఫామ్స్, చెప్పులను ఇస్తుంటారు. కానీ ఇప్పటివరకు ఈ విషయం పై గ్రామపంచాయతీ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. రోజువారీగా పనులు చేయించుకుంటున్నారు, కానీ జీతాలు మాత్రం ఇవ్వ డం లేదని తెలిపారు. జీవో నెంబర్ 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇకనైనా జిల్లా అధికారులు, ప్రభుత్వం, స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు చెల్లించాల్సిన బకాయిలను చెల్లించే విధంగా చర్యలు తీసు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర్, గంగాధర్, ముత్తెన్న, దేవన్న, రవి, దశరథ్, రాజు, పోషన్న, సత్తేమ్మ, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

## జీవితంలో గురువుల పాత్ర వెలకట్టలేనిది.

**నోడల్ అధికారి షేక్ సలాం.**

**సూర్య,బీర్కూర్**

జీవితంలో గురువుల పాత్ర వెలకట్టలేనిదని నోడల్ అధికారి షేక్ సలాం పేర్కొన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయ దినోత్సవాన్ని నిర్వహించారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో అన్నిటికంటే ముఖ్యమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని, భవిష్యత్తులో విద్యార్థులు బాగా చదువుకొని ప్రతి ఒక్కరు ఉన్నత స్థానానికి ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. కళాశాలలో విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా మారి వారితోటి విద్యార్థులకు బోధించిన తీరును ఆయన ప్రశంసించారు. ఆయన వెంట కళాశాల ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి, అధ్యాపకులు యాద గౌడ్, సత్తన్న, రంజిత్, దేవి సింగ్, సౌమ్య తదితరులు ఉన్నారు.

## నిత్యవసర సరుకులు పంపిణీ

**సూర్య, లింగంపేట్**



లింగంపేట్ మండలంలో మొన్న కురిసిన భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి గురువారం తహల్దార్ సురేష్ నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. హైదరాబాద్ రామకృష్ణ మఠం వారు అందజేసిన నిత్యవసరాల కిట్టులను పోల్కంపేట్, పోతాయిపల్లి,ఎల్లారం తాండ కోమటిపల్లి గ్రామాల 74 మందికి లబ్ధిదారులకు18 వస్తువులతో కూడిన నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రామ్ దాస్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్,తహసిల్ కార్యాలయ సిబ్బంది,ఇల్లు కూలిపోయిన లబ్ధిదారులు పాల్గొన్నారు.

## విద్యార్థులతో సహపంక్తి భోజనం చేసిన ఆర్డీవో

**సూర్య ఎల్లారెడ్డి**



ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్(బాలుర) పాఠశాలను గురువారం అకస్మాత్తుగా తనిఖీ చేశారు విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలను కల్పిస్తున్నారో స్వయంగా పరిశీలించారు కిచెన్ రూమ్, స్టాక్ రూమ్ ను తనిఖీ తరగతి గదులు పరిశీలించారు , అలాగే డాక్టర్ శరత్ ఆధ్వర్యంలో పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిస్తుండడంతో ఆరోగ్య సిబ్బందిని విద్యార్థులకు మెరుగైన ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు అనంతరం మధ్యాహ్న భోజనాన్ని పిల్లలతో కలిసి భోజనం చేశారు స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన ఆర్డీవో మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన, నాణ్యమైన భోజనం అందజేసేలా చర్యలు తీసుకోవాలని ప్రిన్సిపాల్ ను ఆదేశించారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు అనంతరం . కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో మిలాద్- ఉన్-నబీ వేడుకలు

**సూర్య- నవీపేట్**

మమ్మద్ ప్రవక్త జన్మదినం పురస్కరించుకొని మిలాద్ ఉన్ నబీ వేడుకలను



ముస్లిం సోదరులు గురువారం ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో గల మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సాంప్రదాయబద్ధంగా పట్టణంలో గల మక్కా మసీదు నుంచి జామ మసీదు వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ మండల అధ్యక్షులు మూస మాట్లాడుతూ. మమ్మద్ ప్రవక్త జీవిత చరిత్ర, జీవనశైలి గురించి వివరించారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు, ప్రవచనాలు, ఆలోచనలు, మానవత విలువలు, సత్యము, ప్రేమ, శాంతి సూత్రాలు ప్రతి ఒక్కరికి స్ఫూర్తినిచ్చేవనీ, సమాజంలో ఐక్యమత్యం, సౌభ్రాతత్వం, మతసహనం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు. భారతదేశం సెక్యూలరిజం కలిగిన దేశం కాబట్టి అందరం సోదర భావంతో కలిసిమెలిసి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జబీర్, తహర్ బిన్ జాఫర్, హవేస్ ఖాన్, అర్షద్ ఖురేషి, మోయిస్ తదితరులు పాల్గొన్నారు.

## 20 మంది గ్రామ పాలన అధికారులు విధుల్లో చేరిక

**సూర్య, లింగంపేట్**



20 మంది గ్రామ పాలన అధికారులు గురువారం తహసిల్దార్ సురేష్,డిప్యూటీ తహసిల్దార్ రాందాస్ కు జైనింగ్ ఆర్డర్ అందజేసి విధుల్లో చేరారని రెవిన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ తెలిపారు. గతంలో విఆర్వోలుగా పని చేసిన నలుగురు, విఆర్ఏ నుండి వివిధ శాఖల్లో పనిచేసిన 16 మంది ఉద్యోగులు 2025 సంవత్సరం 4 నెల 25 తేదీన పరీక్ష రాసి ఉత్తీర్ణులైన వీరికి గ్రామ పాలన అధికారులుగా నియమితులయ్యారని అన్నారు. వీరు లింగంపేట్ మండలానికి రావడం జరిగిందని పేర్కొన్నారు. లింగంపేట్ 1 జోనుగంటి చంద్రం,2 కు దుబాసి మాణిక్యం, పోతాయి పల్లికి కారింగుల చిన్న రాములు,పోల్కంపేట్, కన్నాపూర్ లకు గుంటి శ్రీకాంత్,షట్పల్లి సంగారెడ్డి 1 మదులే సుధాకర్, 2 నీరుడి గంగారం,పరుమల్లకు కుండ సాయిలు, శెట్పల్లికి మహమ్మద్ ఆషామలి, బోనాల్ కు జీడి రాజు,మెంగారం కు మర్కంటి సుధా, రాంపూర్ ఖుర్దు, జల్దిపల్లికి చిందుర లక్ష్మయ్య, భవానిపేట్ కు ధ్యాప వెంకటి,లింగంపల్లి ఖుర్దు,ఎల్లారంకు కొమ్ము భవాని,నల్లమడుగు కు సదుగు ప్రభాకర్,మోతెకుకే రవీందర్, కోర్పుల్, నాగారంకు నాగారపు స్వామి,బానాపూర్ బాయంపల్లికి కంఠం విజయ్ కుమార్,కొండాపూర్ కు కంఠం రాజేశ్వర్,కంచుమల్ కు ధర్మపురి, ముంబాజిపేట్ కి,ఏం బాల్ రాజు,గ్రామ పాలన అధికారులుగా పని చేయనున్నారని అన్నారు. నూతనంగా విధుల్లో చేరిన గ్రామ పాలన అధికారులు తహసిల్దార్ సురేష్,డిప్యూటీ తహసిల్దార్ రామ్ దాస్,రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ లకు షాలువలతో సత్కరించారు.

# ప్రేమ పేరుతో మోసం.. ప్రియురాలు ఆత్మహత్య..

**- తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు - దర్యాప్తు చేస్తున్న ఎస్సై బొజ్జ మహేష్**

**సూర్య ఎల్లారెడ్డి**

తనకు జన్మనిచ్చిన తల్లిదండ్రులను కాదని మనస్ఫూర్తిగా ప్రేమించిన ప్రేమికుడు ప్రేమ పేరుతో మోసం చేయడంతో జీవితంపై విరక్తి చెందిన యువతి ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఈ సంఘటన ఎల్లారెడ్డి మండలంలోని సబ్దల్ పూర్ గ్రామంలో గురు వారం చోటుచేసుకుంది. ఎల్లారెడ్డి ఎస్ఐ మహేష్ తెలిపిన వివరాల ప్రకారం.. సబ్దల్ పూర్ గ్రామానికి చెందిన బత్తుల రాంచందర్, గంగమని దంపతులకు ఇద్దరు కుమార్తెలు సావిత్రి, సంధ్య ఉన్నారు. కాగా పెద్ద కుమార్తె సావిత్రి(19) ఇంటర్మీడియట్ పాసై, ప్రస్తుతం ఎల్లారెడ్డి లోని ఓ కంప్యూటర్ సెంటర్ లో కంప్యూటర్ కోర్స్ నేర్చుకుంటుంది. బత్తుల రాంచందర్ చిన్నమ్మ అంజవ్వ అనారోగ్యంతో మృతి చెందడంతో బుధవారం ఉదయం తన భార్య గంగమనితో కలిసి భవానిపేట్ గ్రామానికి వెళ్ళాడు. రాంచందర్ పెద్ద కూతురు సావిత్రి



ప్రతిరోజు లాగే ఉదయం 9 గంటలకు ఎల్లారెడ్డిలో కంప్యూటర్ క్లాస్ కు వెళ్ళి మధ్యాహ్నం మూడు గంటలకు తిరిగి వచ్చింది. ఇదే సమయంలో రాంచందర్ పక్కింటి వ్యక్తి బత్తుల లక్ష్మయ్య రాంచందర్ ఇంట్లో టీవీ చూస్తున్నాడు. ఈ తరుణంలో కరెంటు పోయి రావడంతో టీవీ ఆన్ చేయమని సావిత్రిని పిలిచాడు. ఎంత పిలిచినా సావిత్రి పలకకపోవడంతో గదిలోకి వెళ్లి చూడగా నైలాన్ తాడుతో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకుంది. వెంటనే ఈ విషయాన్ని సావిత్రి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో, రామచందర్ పోలీసులకు సమాచారం అందించారు. సావిత్రి ఉరివేసుకున్న చోట ఓ లాంగ్ నోట్ బుక్ కనిపించిందన్నారు. అందులో లింగంపేట మండలంలోని శెట్పల్లి సంగారెడ్డి గ్రామానికి చెందిన మార్గపు ప్రదీప్ అనే యువకుడితో తనకు ప్రేమ సంబంధం ఉందని, కానీ ప్రదీప్ ఇటీవల తనతో సరిగ్గా మాట్లాడటం లేదని, ప్రేమ పేరుతో తనను మోసం చేశాడని ఆ రాతలో ఉన్నట్లు తెలిపారు. కాగా, సావిత్రి ఇంటర్మీడియట్ విద్యను నాగిరెడ్డిపేట మండలంలోని మాల్ తుమ్మెద గ్రామంలో తమ బంధువుల ఇంటి వద్ద ఉండి నాగిరెడ్డిపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించినట్లు తెలిసింది. ఈ ఘటనపై మృతురాలు సావిత్రి తండ్రి రాంచందర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు ఎస్సై బొజ్జ మహేష్ తెలిపారు.

## అక్రమ కట్టడాల పైచర్యలు తీసుకోవాలి...

**సూర్య,భీమ్‌గల్**



అనుమతి లేకుండా ఇతర గ్రామాల నుండి వచ్చే వారితో చర్చిని నిర్వహిస్తూ, అక్రమంగా చర్చిని నిర్మిస్తూ, తమ మనోభావాలను దెబ్బ తీస్తున్న పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని మాల సంఘ సభ్యులు మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.

అనంతరం వారు మాట్లాడుతూ తమ తాత ముత్తాతల తరాల నుండి తాము ఇక్కడ నివసిస్తున్నమని, కానీ ఎక్కడ నుండో బ్రతకవచ్చిన పాస్టర్ ,ఇతర గ్రామాల నుండి వచ్చే వారితో అక్రమంగా చర్చిని నిర్వహిస్తూ, అనుమతులు లేకుండా చర్చిని నిర్మిస్తు,తమ పై పెత్తనం చెలాయిస్తూ తము నీవసిస్తున్న ఇండ్ల స్థలాల పై కన్ను వేశాదని ఆరోపించారు. తమ కాలనీ స్థలం మొత్తం తనదే అని చెప్పుకుంటూ తమను ఇబ్బందులు గురిచేస్తునా రన్నారు.ఈ విషయం పై అధికారులకు ఎన్ని సార్లు చెప్పిన పట్టించుకుం టలేరని,అందుకు తాము మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగిందన్నారు.అనుమతి లేకుండా జనావాసాలు మధ్యలో అక్రమంగా చర్చి నిర్వహిస్తు,చర్చి గోడలను నిర్మిస్తున్న పాస్టర్ పై చర్యలు తీసుకోవాలని లేని యేడల నిరవధిక దీక్ష చేపడతామని హేచ్చరించారు. దీంతో మండల తహసీల్దార్,కమిషనర్ , ఎస్సై, వచ్చి కాలనీ వాసులతో చర్చలు జరిపారు.ఇటీవల కాలంలో అక్రమంగా చర్చి గోడలను నిర్మిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందని తెలిపారు.ఈ విషయం పై కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళమని 15 రోజుల్లో సర్వే నిర్వహించి, న్యాయం చేస్తామని,చర్చి అనుమతి లేకుండా నిర్వహిస్తే తప్పకుండా చర్యలు తీసుకుంటామని అధికారులు తెలిపారు.దీంతో ఎస్సీ కాలనీ శాంతించారు.15 రోజుల్లో సమస్య పరిష్కారం చేయకుంటే కాలనీ వాసులం నిరవధిక దీక్ష చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంఘ మహిళలు, పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ వృత్తి పవిత్రమైనది

**సూర్య,లింగంపేట్**



ఉపాధ్యాయ వృత్తి అత్యంత పవిత్రమైనదని ఐలాపూర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామోదర్ అన్నారు.గురువారం లింగంపేట్ మండలంలోని ఐలాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు విద్యను అందించిన వారిని సన్మార్గంలోకి తీసుకెళ్లడం గౌరవంతో కూడుకున్నదన్నారు.మండల ఉత్తమ ఉపాధ్యా అవార్డుకు ఎంపీక కాబడి మండల విద్యాధికారి చేతుల మీదుగా అవార్డు అందుకున్న ఉపాధ్యాయురాలు పద్మకు శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. వీరితోపాటు పాఠశాల ఉపాధ్యాయులను షాలువతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శివానంద, లావణ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్ర శాఖ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 విమోచన దినోత్సవం ఏర్పాట్లు..

**- ఎల్లారెడ్డి బిజెపి నాయకులు**

**సూర్య ఎల్లారెడ్డి**



ప్రధాని నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా ఎల్లారెడ్డి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కార్యక్రమాల ను చేపడుతున్నామని తెలిపారు స్వచ్ఛభారత్ బూత్ స్థాయిలో మొక్కలు నాటడం రక్తదాన శిబిరం ఎర్పాటు గురించి ఎల్లారెడ్డి పట్టణ కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద గల యస్ వి అర్ కంప్యూటర్ కార్యాలయంలో కార్యశాల నిర్వహించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మర్రి, బాలకిషన్, పట్టణ అధ్యక్షులు అగల్ దివిటీ,రాజేష్ ప్రధాన కార్యదర్శి కుచులకంటి శంకర్, శ్రీను, మహిళా మోర్చ అధ్యక్షురాలు సుజాత శ్రీనివాస్, మాజీ ఎంపీపీ నక్క,గంగధర్ సీనియర్ నాయకులు ప్యాలాల రాములు, కుచులకంటి సతీష్, మ్యతరి,సాయిలు ఉపాధ్యక్షులు వంగపల్లి కాశీనాథ్,అల్లం పండరి జనుముల పోచయ్య, కార్యదర్శులు మామిడి రమేష్, శివ,యువ నాయకులు జంగ శివ తదితరులు పాల్గొన్నారు.

## ఏ ఎస్ పి ని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**సూర్య కామారెడ్డి టౌన్**

కామారెడ్డి జిల్లా ఏఎస్పీ చైతన్య రెడ్డిని గురువారం రోజున ఎమ్మార్పీ ఎస్ ఆధ్వర్యంలో గురువారం రోజున కామారెడ్డి జిల్లా ఏఎస్పీ చైతన్యరెడ్డి ను మర్యాదపూర్వకంగా కలిసి మేడంకు శాలువా కప్పి బోకే ఇవ్వడం ఇచ్చి, సన్మానం చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమంలోమాదిగ రాజకీయ పోరట సమితి, MRPS, రాష్ట్ర ఉపాధ్యక్షులు,ఆర్. బాగయ్య, జిల్లా అధ్యక్షులు, చిట్యాల సాయన్న మాదిగ, కొత్తూరి గంగయ్య,, అన్నపల్లి మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## అడికేష్ లింగమయ్య ఆలయంలో సుందరకాండ పారాయణం

**సూర్య బాన్సువాడ.**

బాన్సువాడ నియోజకవర్గం కోటగిరి మండ లం బస్వాపూర్ సమీపంలోని పవిత్ర అడికే ష్ లింగమయ్య ఆలయంలో గురువారం ఆధ్యాత్మిక గురువు బ్రహ్మశ్రీ నోరి నారా యణ మూర్తి ఆధ్వర్యంలో సుందరకాండ పారాయణం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పారాయణాన్ని భక్తులు శ్రద్ధగా విన్నారు. హృదయ పూర్వకంగా శ్లోకాలను పఠిస్తూ భగవంతున్ని హృదయంలో పెంపొందించుకునే అరుదైన అవకాశాన్ని అందుకున్నారు. సుందరకాండ పారాయణం పూర్వజన్మ సుకృతంగా భావించామని, భగవంతుని కృపను పొందేందుకు అవకాశం లభించిందని భక్తులు పేర్కొన్నారు. ఆలయంలో కార్యక్రమాన్ని నిర్వహించడం ఎంతగానో ఆనందంగా ఉందని, ఇది సమాజా నికి ఆధ్యాత్మిక ప్రేరణను కలిగిస్తుందని కమిటీ తెలిపింది.

## లింగంపల్లి కుర్దు వద్ద మళ్లింపు

**- రహదారి నిర్మాణానికి కోటి నిధులు మంజూరు**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**



లింగంపల్లి క్రుద్ వద్ద వంతే న కూలిపోవడంతో లింగంపల్లి కుర్దు వద్ద మళ్లింపు రహదారి నిర్మాణం కోసం జిల్లా పరిపాలన అధికారి కోటి రూపాయల నిధులు మంజూరు చేసింది. ఈ చొరవతో ఆ ప్రాంతంలోని రాకపోకలను పునరుద్ధరించడం , ట్రాఫిక్ సాఫీగా సాగేలా చర్యలు చేపట్టడం జరిగింది మల్యంపుర్ హదారి నిర్మాణం వల్ల ప్రయాణికులకు ఉపశమనం కలుగుతుందని, ప్రజల వస్తువుల నిరంతరాయ రవాణా సులభతరం అవుతుందని పరిపాలన ఈ ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసే ప్రజల భద్రతను నిర్ధారించడానికి కట్టుబడి ఉంది. ఈ ప్రాజెక్టు మౌలిక సదుపాయాల సవాలను పరిష్కరించడానికి ఈ ప్రాంతంలోని నివాసితుల జీవన నాణ్యత మెరుగుపరచడానికి పరిపాలన యొక్క కృషి నిదర్శనం ఈ నిర్మాణ పనులు త్వరలో ప్రారంభంకానున్నాయి. సకాలంలో పనులు పూర్తి చేయడానికి నిధారించడానికి పరిపాలన పురోగతిని నిశితంగా పరిశీలిస్తుందని ఆర్ అండ్ బి ఈ ఈమోహన్ ఒక ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ

**సూర్య రాజంపేట**

రాజంపేట మండలం ఆర్గొండ గ్రామంలో ప్రైమరీ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు స్పిక్ కస్టమర్ సర్వీస్ లో భాగంగా ఒకటవ తరగతి చదువుతున్న 20 మంది విద్యార్థి, విద్యార్థినులకు బ్యాగ్లు,పుస్తకాలు, పెన్నులు పంచ డం జరిగింది. ఈ కార్యక్రమంలో స్పిక్ నిజామాబాదు మరియు కామారెడ్డి జిల్లాల డిస్ట్రిక్ట్ మేనేజర్ ఏ. ప్రణయ్, జూనియర్ డెవలప్మెంట్ ఆఫీసర్ సునుగురు హరీష్, కామారెడ్డి డీలర్ ఎల్లంకి రాజమౌళి,ఆర్గొండ సొసైటీ సెక్రటరీ సాయిలు, రాజంపేట మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఎర్ర ప్రణీత్ రెడ్డి, గ్రామస్తులు శివయ్య ,నారాయణ నర్సింలు, రవి,శ్యామ్, కమలాకర్ గ్రామ పంచాయతీ సెక్రటరీ లక్ష్మన్ మరియు పాఠశాల ఉపాధ్యాయులు సిబ్బంది రైతులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులకు సేంద్రియ ఎరువుల పైన అవగాహన కల్పించడం జరిగింది.

## విద్యార్థులకు ఇంగ్లీషు బోధనపై అధ్యాపకులకు శిక్షణ

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బీబీపేట్,దోమకొండ, బిక్కనూర్ మండలాలకు సంబంధించిన అన్ని ప్రభుత్వ పాఠశాలల ఇంగ్లీష్ ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్ర మాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కాంప్లెక్స్ ప్రధానో పాధ్యాయురాలు ప్రసూన మాట్లాడుతూ విద్యాభివృద్ధిలో మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు ఇంగ్లీ షులో బోధన చేయాలన్నారు. ఈ సందర్భంగా ఇంగ్లీ షులో విద్యార్థుల కు బోధించే బోధనపై పలు సూచనలు, మెలుకువలు నేర్పించారు. విద్యార్థుల కు తరగతి గదిలో విద్యాబోధనతో పాటు సమాజంలోని జరుగుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యాభివృద్ధిని చేపట్టాలన్నారు.ఈ కార్యక్ర మంలో రిసోర్స్ పర్సన్ అనిల్ కుమార్,సిఆర్పి ఈశ్వర్ మూడు మండ లాలలోని అన్ని పాఠశాలల ఇంగ్లీష్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కు పరామర్శ

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని బస్వాపూర్ గ్రామాని కి చెందిన సీనియర్ బిఆర్ఎస్ నాయకుడు, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుర్రి గోపాల్ ను,బిఆర్ఎస్ రాష్ట్ర యూత్ ప్రతినిధి గంప శశాంక్ గురువారం పరామర్శిం చారు. ఇటీవల బుర్రి గోపాల్ తల్లి బుర్రి రాజవ్వ అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలుసుకొని వారి కుటు ంబాన్ని పరామర్శించారు. గుండె నిబ్బరంతో ఉండాలని, రాజవ్వ ఆత్మకు శాంతి కలగాలని గంప శశాంక్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షుడు బుర్రి రంజిత్ వర్మ, కామారెడ్డి పట్టణ యూత్ అధ్యక్షుడు భాను ప్రసాద్ నాయకులు ఉన్నారు.